# యేసు మరియు ఆయన అపొస్తలులు సువార్తను ప్రకటించారు

పిల్లలకు బోధించేవారు M2b పాఠం చదివి అధ్యయనంచేయాలి.

యేసు యొక్క రక్షణార్థమైన మరణ పునరుత్థానాలను గూర్చి మరియు పాపక్షమాపణ, నిత్యజీవముల విషయంలో ఆయన చేసిన వాగ్దానం గూర్చిన యదార్థమైన సువార్తను క్రైస్తవులు పశ్చాత్తాపపడే విశ్వాసులకు ప్రకటిస్తారు. (లూకా 24:46–48)

**1. సువార్తను ప్రకటించడానికి మీ హృదయాన్ని సిద్ధపర్చుకోండి.**

మంచి సౌవార్తీకరణ– ప్రజలు తమ పాపాల విషయంలో పశ్చాత్తాపపడి యేసుక్రీస్తునందు విశ్వాసముంచేలా చేస్తుంది. మనం యదార్థమైన సువార్తను ప్రజలకు వినిపిస్తే వారు పశ్చాత్తాపపడి, యేసునందు విశ్వాసముంచేలా పరిశుద్ధాత్ముడు సహాయం చేస్తాడు.

యేసునందు పాపక్షమాపణ మరియు నిత్యజీవం ఇవ్వగల సువార్త సందేశాన్ని మీరు మరింత మెరుగ్గా తెలుసుకోవాలంటే క్రింద ఇవ్వబడిన వాక్యభాగాలను జాగ్రత్తగా చదవండి.

**లూకా18:31–34** చదివి, తాను మరణించి తిరిగి లేవక ముందు యేసు తన్ను గూర్చి ఏమి చెప్పాడో చూడండి.

- ఆయన ఎక్కడ మరణించబోతున్నాడు?
- అన్యజనులు ఆయన యెడల ఏం జరిగిస్తారు?
- మూడు రోజులైన తర్వాత యేసు ఏం చేస్తాడు?

**లూకా 24:5–9** చదివి ఇద్దరు సందేశకులు యేసును గూర్చి కొంత మంది స్త్రీలకు ఏం చెప్పారో కనుగొనండి.

- పాపులు ఆయనకేం చేశారు?
- ఆయన ఎలా మరణించారు?
- మూడు రోజుల తర్వాత ఆయన ఏం చేశాడు?

**లూకా 24:36–48** యేసు మరణించి తిరిగి లేచిన తర్వాత తన్ను గూర్చి తాను ఏమి ప్రకటించుకొన్నాడో చూడండి.

- తాను నిజంగా మరణం జయించి సజీవుడయ్యాడని ఎలా కనపర్చుకొన్నాడు *(36–43 వచనాలు)*
- ఆయన మరణ పునరుత్థానాలను గూర్చి ఏ పరిశుద్ధ గ్రంథాలు మరియు ఏ పరిశుద్ధ వ్యక్తులు ముందుగా ప్రవచించారు? *(44–45 వచనాలు)*
- తాను శ్రమనొందిన తర్వాత మూడు రోజులకు ఆయన ఏం చేయవల్సి ఉండింది? *(46 వచనం)*
- ప్రపంచమంతటా, సర్వమానవాళికి విశ్వాసులమైన మనం ఏం ప్రకటించాలి? *(47 వచనం)*
- ఈ విషయాలన్నింటిని బట్టి యేసు శిష్యులు ఏం చేయవల్సి ఉండింది? *(48 వచనం)*

**అపొస్తలుల కార్యములు 2:21–24 మరియు 37–38 వచనాలు** చదివి యూదా ప్రజలకు పేతురు ప్రకటించిన సందేశంలో క్రింది విషయాలు కనుగొనండి.

- యేసు మరణం మరియు పునరుత్థానంలను గూర్చి పేతురు ఏమన్నాడు? *(2:21–24 వచనాలు)*
- పాప క్షమాపణ పొంది పరిశుద్ధాత్మను స్వీకరించడానికి యూదులు ఏం చేయవల్సి ఉండింది? *(2:37–38 వచనాలు)*

**అపొస్తలుల కార్యములు 26:19–23 వచనాలు** చదివి యూదులు కాని అన్యులకు పౌలు చెప్పిన సందేశంలో క్రింది విషయాలు కనుగొనండి.

- అన్యజనులు (యూదులు కాని వారు) ఏం చేయాలి (20వ వచనం; యూదులైనా, అన్యులైనా రక్షణ పొందాలంటే పశ్చాత్తాపపడాలని దేవుడు చెప్పిన విషయం గమనించండి)

- యేసు మరణం మరియు పునరుత్థానం గూర్చి అతడు ఏం చెప్పాడు? *(23 వచనం)*

**రోమా 6:8–14 వచనాలు** చదివి మనం బాప్తీస్మం పొందినప్పుడు, మనకు ఆత్మీయంగా ఏం జరిగిందో కనుక్కోండి.

- క్రీస్తు మరణించినప్పుడు ఆయనతోపాటు ఎవరు మరణించారు? *(8–9 వచనాలు)*
- క్రీస్తు సజీవుడై తిరిగి లేచినప్పుడు ఆయనతోపాటు ఎవరు లేపబడ్డారు?

**2. మీ జతపనివారితో కలిసి వారమంతా చేయవల్సిన పనుల ప్రణాళిక తయారుచేసుకొండి.**

యేసు శక్తిద్వారా స్వస్థతనొందిన వారిని లేదా విడుదల పొందిన అవిశ్వాసులను దర్శించి వారికి సువార్తనందించండి. రోమా 5:10 మరియు 10:9–10లోని వాగ్దానాలను వివరించండి.

మీరు మరియు మీ తోటిపనివారు అంటే మీ తోటి సేవకులు కలుసుకొని మీరు సువార్తనెలా అందిస్తున్నారో చర్చించండి. యేసు సిలువవేయబడి, చంపబడ్డాడనీ మరణాన్ని జయించి తిరిగి లేచాడనీ కాబట్టి ప్రజలు తమ పాత జీవితాన్ని వదిలిపెట్టి క్రీస్తు నందు విశ్వాసముంచాలని ప్రకటించుటకు ప్రణాళిక వేసుకొనండి.

**పటాలను ఉపయోగించండి :** మతపరమైన అంశాలను వివరించే పటాలను చూపెట్టడం మీ సంస్కృతిలో అనుమతించబడితే, యేసును గూర్చిన సువార్తను వివరించే పటాలను మీరు మరియు ఇతర విశ్వాసులు కలిసి తయారుచేసి, మీరు ఆ అంశాలను వివరించేటప్పుడు వాటిని ఉపయోగించండి.

బాప్తీస్మం పొందిన విశ్వాసులలో ఎవరైనా నిరుత్సహంగా ఉన్నా లేదా శోధనలలో పడినా లేదా సందేహాలతో కొట్టుమిట్టాడుతున్నా, వారిని దర్శించి, నీతిగా జీవించడానికి కావల్సిన క్రీస్తుశక్తి వారిలో ఉందని వివరించాలి. అవసరమైతే మీరు 6:1–14.

**3. రాబోయే ఆరాధన సమయం కొరకు మీ జతపనివారితో కలిసి కార్యక్రమాన్ని రూపొందించుకొండి.**

ప్రజల అవసరాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి.

యేసు మరణం జయించి తిరిగి లేచిన తర్వాత తన శిష్యులకు కనబడిన సందర్భాలను వివరించండి లేదా చదివి వినిపించండి. లూకా 24వ అధ్యాయంలో మీరు ఏం కనుగొన్నారో వివరించండి. ఈ విషయాలపై ప్రశ్నలడగండి.

పిల్లలు తాము సిద్ధపర్చుకొన్న నాటిక, కవిత ప్రశ్నలు వంటి వివిధ అంశాలను పెద్దల ముందు ప్రదర్శించాలి.

చిన్నది మరియు శక్తివంతమైన చక్కని ప్రసంగం అవిశ్వాసుల కందించేలా విశ్వాసులను సిద్ధపర్చండి.

### మీరు రెండు విషయాలు తెలుసుకోవాలి మరియు రెండు విషయాలు చేయాలి

### తెలుసుకోవల్సినవి

1. మీరు చేసిన సిగ్గుకరమైన పనులను బట్టి దేవుడు మిమ్మల్ని నరకానికి పంపిస్తాడు.
2. మీరు చేసిన సిగ్గుకరమైన పనులను బట్టి యేసు ఈ లోకానికి వచ్చి, సిలువ మీద మరణించాడు. అయితే నిన్ను క్షమించి నీకు నిత్యజీవమివ్వడానికి ఆయన మరణం జయించి తిరిగి లేచాడు.

### చేయవల్సినవి


1. నీవు చేసిన చెడ్డ పనులను బట్టి, సిగ్గుకరమైన పనులను బట్టి నీవు దుఃఖపడాలి, పశ్చాత్తాపపడాలి మరియు వాటి నుండి దూరంగా ఉండాలి.
2. నీకు పాపక్షమాపణ దయచేయడానికి మరణించి తిరిగి లేచిన యేసునందు నీవు విశ్వాసముంచాలి.

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి లూకా 23:13–48 నుండి యేసు సిలువవేయబడిన వృత్తాంతాన్ని చెప్పండి లేదా చదివి వినిపించండి.

విశ్వాసులంతా చిన్నచిన్న గుంపులుగా ఏర్పడి.

- స్నేహితులు మరియు బంధువుల రక్షణ కొరకు ప్రార్థించాలి.
- వారికి సువార్తనందించగల వివిధ పద్ధతుల కొరకు ప్రార్థించాలి.
- వారిని ఎప్పుడు దర్శించాలో నిర్ధారించుకోవాలి.
- పైన పేర్కొనబడిన “తెలుసుకోవల్సిన రెండు విషయాలు మరియు చేయవల్సిన రెండు విషయాలు” కలిపి నేర్చుకొండి.


**లూకా 24:46-48** అందరూ కలిసి **కంఠస్థం చేయండి.**




యేసు మానవునిగా ఈ లోకంలోకి వచ్చాడు. ఎన్నో ఏళ్ళ క్రితం ప్రవక్తల ద్వారా దేవుడు వాగ్దానం చేసిన సమయంలో, స్థలంలో ఆయన జన్మించాడు.




మంచి కార్యాలను చేయడం, రోగులను స్వస్థపర్చడం, అపవిత్రాత్మలు పట్టిన వారిని బాగుచేయడం, మరణించిన వారిని తిరిగి లేపడం ద్వారా తానే వాగ్దానం చేయబడిన మెస్సయ్యా అని యేసు ఋజువు చేశాడు. దేవున్ని ఎలా తెలుసుకోవాలో ఆయన బోధించాడు.



దుష్టులైన మతనాయకులు యేసును వ్యతిరేకించారు. మరియు దుష్టులు, అవిశ్వాసులైన ప్రజలు ఆయనను సిలువమ్రానుకు మేకులతో కొట్టి చంపారు.



యేసు స్నేహితులు ఆయనను సమాధిలో ఉంచడానికి అధికారులు అనుమతించారు. రోమా గవర్నర్ సైనికులను సమాధికి కాపలాగా నియమించాడు.



మూడు రోజుల తర్వాత యేసు మరణాన్ని జయించి, తిరిగిలేచి చాలా మందికి కనిపించాడు. తమతమ చెడు మార్గాలను మార్చుకొని, ఆయన యందు విశ్వాసముంచడం ద్వారా పాపక్షమాపణ పొందాలనీ అప్పుడు తాను వారికి నిత్యజీవమిస్తాననీ ఆయన అంతటా ప్రకటించాడు.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net